

గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి


పాలకుర్తిలోని గుడివాడ చౌరస్తా నుంచి ర్యాలీగా వస్తున్న గొల్లకురుమలు

# మోసకారి కాంగ్రెస్..

- బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు
- గొల్ల కురుమలకు సబ్సిడీపై జీవాలు పంపిణీ
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 15: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందుతుండడంతో దీనిని ఓర్వలేని కాంగ్రెస్ నేతలు ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్నారని తెలిపారు. బుధవారం పాలకుర్తిలోని బషారత్ గార్డెన్‌లో గొల్ల కురుమల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత నియోజక వర్గంలోని గొల్లకురుమలు స్థానిక గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఒగ్గు డోలు విన్యాసాలు, బోనాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు చేశారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు, వర్రె ఎల్లయ్య యాదవ్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి మేకపిల్ల, గొంగడిని గొల్ల కురుమలు బహుకరించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని ఆలోచించి వేయాలని సూచించారు. ఎన్నికలొచ్చాయని గందరగోళానికి గురికావొద్దన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులకు మాత్రమే ఓటు వేయాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గొల్లకురుమలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ నేతలు దోచుకోవడమే తప్ప పేదల గురించి ఆలోచించలేదన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో గొల్ల కురుమలకు అండగా నిలిచింది సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు.

**పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధిక గొర్రెల యూనిట్ల పంపిణీ**

గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ సబ్సిడీపై గొర్రెల యూనిట్లను అందించారని, వీటిలో పాలకుర్తి నియోజకవర్గంలో అత్యధికులకు అందించామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయానికి నిరంతరం ఉచిత విద్యుత్, రైతుబంధు రైతుబీమా, ఆసరా, కల్యాణలక్ష్మి పథకాలు పేదలకు ఎంతగానో మేలు చేస్తున్నాయని వివరించారు. ఇలాంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. మూడు పంటలు కావాల్నా.. మూడు గంటల కరెంట్ కావాలా రైతులు ఆలోచించాలన్నారు. టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. 10హెచ్‌పీ మోటార్ పెట్టి మూడు గంటల కరెంట్ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం చూస్తే కరెంట్‌పై అతడికి అవగాహన లేదని తెలుస్తున్నదన్నారు. గొల్లకురుమలు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, తనను మరోసారి ఆశీర్వదించాలని ఎర్రబెల్లి కోరారు. మళ్లీ అధికారంలోకి రాగానే నామినేటెడ్, పార్టీ పదవుల్లో గొల్లకురుమలకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజల మనిషి దయన్నకు పట్టం కట్టాలన్నారు. నీతి, నిజాయితీకి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎర్రబెల్లికి అత్యధిక మెజార్టీ అందించాలన్నారు. ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి ఇద్దరూ తొడు దొంగలన్నారు. వారికి పాలకుర్తికి ఎలాంటి సంబంధం లేదన్నారు. యశస్వినిరెడ్డి అమెరికా కోడలన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లకురుమ సంఘం నాయకులు పండుగ నారాయణ, చిలువేరు పెంటయ్య, బొమ్మరబోయిన నాగరాజు, మాజీ కల్నల్ ప్రముఖ వైద్యుడు మాచర్ల భిక్షపతి, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, సలేంద్ర శ్రీనివాస్, జిట్టబోయిన రమేశ్, నిమ్మల అనిల్, బెల్లి లింగన్న, కత్తుల భిక్షపతి, పండుగ ఈదయ్య, నీలారపు వెంకన్న, సుడిగెల హనుమంతు, కాసాని ఎర్రయ్య, తాటిపెల్లి మహేశ్, మేకల సంపత్‌యాదవ్, దూదిమెట్ల సోనాబాబు, మేకల రమేశ్, బండి రాజాబాబు, చిన్నాల లక్ష్మీనారాయణ, రాసాల సమ్మయ్య, చిలువేరు సంపత్, వల్లపు మల్లయ్య, బత్తిని యాకయ్య, ఎన్నకూస యాకయ్య, బొమ్మరబోయిన రాజేందర్, రాసాల మధు, వెల్పుల భాస్కర్ పాల్గొన్నారు.

**జానపద కళాకారుల ఆట పాటలు..**

గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనంలో జానపద కళాకారులు రేలారే గంగ, కనకవ్వ, ఒగ్గు రవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు తమ ఆటపాటలతో అలరించారు.

# కాంగ్రెస్ ఓటేస్తే అంధకారమే..

- స్వరాష్ట్రంలో పండుగలా వ్యవసాయం
- ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం మొదటి స్థానం
- అధికారంలోకి రాగానే రూ.400 గ్యాస్
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం, నవంబర్ 15 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి, మేగ్యాతండా, సౌర్యాతండా, మహిమూద్ పట్నం, భూక్యారాంతండా, కేసముద్రం విలేజ్ గ్రామాల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోరుకొండపల్లిలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, గ్యాస్ సిలిండర్‌తో ప్రచారం నిర్వహించారు. ఆర్టీసీలో ప్రయాణికులను ఓటు అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యుత్, సాగునీటి కోసం రైతులు గోస పడ్డారని అన్నారు. పోలీసుల రక్షణలో ఎరువులు, విత్తనాలు తీసుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పండుగలా మార్చారని అన్నారు. ఎడారిగా మారిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ పాలనలో నేడు సస్యశ్యామలంగా మారిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు, పంట పెట్టుబడికి ఆర్థిక సహాయం, పుష్కలంగా సాగు నీళ్లు అందించడంతో రైతులు సంతోషంగా పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఏడాదికి రెండు, మూడు పంటలు పండించడం వలన కూలీలకు ఉపాధి దొరుకుతున్నదన్నారు. మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, సీఎం కేసీఆర్ రూ.5 లక్షల బీమా అందించి, ఆయా కుటుంబాలకు అండగా నిలిచాడన్నారు. విరివిగా ఐటీ కంపెనీలు, పరిశ్రమలు నెలకొల్పడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. గృహలక్ష్మి, బీసీ బంధు, దళితబంధు వంటి పథకాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, హార్టికల్చర్, ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధి చేశామని, గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే రూ.400కే గ్యాస్ సిలిండర్, పేదింటి మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3 వేలు , ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, మోసపోతే గోస పడుతామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్న తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, రాష్ట్ర నాయకులు నీలం దుర్గేశ్, గండు సావిత్రమ్మ, మండల, అధ్యక్ష కార్యదర్శులు నజీర్, కముటం శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు ఫణికర కొమురయ్య, ఎంపీటీసీలు గుజ్జునూరి రాజు, దుబ్బాకుల వెంకన్న, సర్పంచ్ శతకోటి సారమ్మ, ఎన్నమల ప్రభాకర్, నాయకులు జాటోత్ హరీష్‌నాయక్, కొండెడ్డి రవీందర్ రెడ్డి, ఘనపారపు రమేశ్, రవీందర్‌గౌడ్, నరేశ్, రాజేందర్, యాకమల్లు, శ్రీను, రాంమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


ఆర్టీసీ బస్సులో ప్రయాణికులను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్


సూదనపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# బీఆర్ఎస్‌తోనే మహిళలకు భరోసా

- మూడుగంటల కరెంటు చాలు అన్నోడు.. తులం బంగారం ఇస్తడంటే నమ్ముతరా?
- గిరిజనులు సీఎం కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకోవాలి
- బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, నవంబర్ 14 : 'రైతులకు 24 గంటల కరెంటు వద్దు.., కేవలం 3 గంటల కరెంటు చాలు అన్నోడు.. మహిళలకు తులం బంగారం ఇస్తడంటే నమ్ముతరా...?, ప్రజలు ఆలోచించాలని అని బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. బీ కురవి మండలం సూదనపల్లి, కందికొండ, బోడ భూక్యాతండా, కొత్తూరు(సీ), అయ్యగారిపల్లి, నేరడ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామగ్రామాన ప్రజలు, ముఖ్యంగా మహిళలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి తండా, గ్రామంతో తనకు విడదీయరాని సంబంధం ఉందన్నారు. మన ఊరు కాదు..మన పల్లెకాదు...అసలు మన జిల్లానే కాదు.. అసంటోడికి అవకాశం ఇచ్చి ఆగం కావొద్దన్నారు. ప్రజల దీవెనతో మళ్లీ అధికారంలోకి వస్తామని, వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 96 లక్షల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్నారు. పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి పథకం వరంలా మారిందన్నారు. అధికారంలోకి రాగానే రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతుబంధు, రైతుబీమా, సాగు నీళ్లు, ఉచిత కరెంటు లేకపోతే నేడు రైతాంగం ఎలా ఉండేదో ఆలోచన చేయాలన్నారు. రైతు బీమాతో చనిపోయిన రైతు కుటుంబాలు తలెత్తుకుని జీవిస్తున్నాయని, అదే తరహాలోనే భూమిలేని నిరుపేదలకు రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఇవే తనకు చివరి ఎన్నికలని, మీ దయతో గెలిచి మిగిలిన పనులన్నీ పూర్తిచేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతానన్నారు. గిరిజనులు సీఎం కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకోవాలన్నారు. మన తండాలో మన రాజ్యం అనే నినాదాన్ని నిజం చేసిన మహనీయుడన్నారు. తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు సంబంధం లేకుండా పనులు చేసి పెట్టానన్నారు. పేదలు కార్పొరేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలు కావొద్దని తానే స్వయంగా కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశానన్నారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినవారికి చేయూతనివ్వాలని సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆలోచన చేసి, దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని ఢిల్లీ పాలిస్తదని, సీఎం కేసీఆర్‌కు ఓటు వేస్తే ప్రజలే పాలిస్తారన్నారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములతోపాటు లావణీ పట్టాల్లో ఉన్న పేదోళ్లకు సంపూర్ణహక్కు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ గుగులోత్ పద్మావతి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ బజ్జూరి ఉమ, మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేశ్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, గోవర్ధన్ రెడ్డి, గుగులోత్ నెహ్రూ, ఐలి నరహరి, కన్నెగంటి వెంకటరమణ, దుస్స పూలమ్మ, బజ్జూరి జ్యోత్స్నావెంకట్‌రెడ్డి, రామునాయక్, రాజానాయక్, విజయ్, నరహరి, నెహ్రూనాయక్, రాజేశ్వర్‌రావు, మహేందర్, లింగయ్య, పద్మ, సురేశ్, మహేశ్, వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, వీరమల్లు, మాదవయ్య, రామచంద్రయ్య, బోడ శ్రీను, దక్‌సింగ్, బుజ్జి రవి, గంగాధర్‌రెడ్డి, బాబు, కర్నాకర్‌రెడ్డి, అబ్రీబాయి, మంగీలాల్, గుండోజు శ్రీనివాస్, హేమంత్, నాగరాజు, సందీప్, సంగెం భరత్, వినోద్, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు. కురవి మండలం నల్లెల్ల గ్రామ గౌడ సంఘం, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడి సమక్షంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి సుధాకర్, ఉపాధ్యక్షుడు మల్లయ్య, కార్యదర్శి వీరన్న, ముదిరాజ్ కులసం ఘం అధ్యక్షుడు తోట రాములు, ఉపాధ్యక్షుడు ఆవుల రాంబాబు, శ్రీను, జానకిరాములు, నరేశ్, మైనార్టీ మండల అధ్యక్షుడు ముస్తఫా పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ చేరికలు**

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం, దంతాలపల్లి గ్రామాల బీజేపీ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దముప్పారంలో ధర్మారపు శ్రీనివాస్, ధర్మారపు కృష్ణ చేరగా జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దంతాలపల్లికి చెందిన చీకటి మహేశ్ ఆధ్వర్యంలో 10 మంది బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.